

అంగన్వాడీ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలి

విశాలాంధ్ర - టెక్కలి : అంగన్వాడీ వర్కర్లు ను రెగ్యులరైజ్ చేయాలని, సుప్రీంకోర్టు, మరియు గుజరాత్ రాష్ట్ర కోర్టు లు యిచ్చిన ఆదేశాలు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, బకాయిలు తో పాటు గ్రాట్యుటీ చెల్లించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటీయు) డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి అంగన్వాడీ వర్కరు, ఆయా సంతకాలతో అర్జీలను పంపుతున్నట్లు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటీయు) అధ్యక్షురాలు బి.రవణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిర్లంగి సెక్టార్ నాయకులు సిహెచ్. ఇందిర, యం.హేమావతి, కె.ధనలక్ష్మి, కె.లక్ష్మీకాంతం, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజులపాటు రథసప్తమి వేడుకలు వైభవంగా జరగాలి

- తొలిసారి హెలికాప్టర్ టూరిజం
- హెలికాప్టర్ నిర్వహణపై సమీక్ష
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : అరసవిల్లి రథసప్తమి వేడుకలను జిల్లాలో మూడు రోజుల పాటు అంబరాన్ని తాకేలా నిర్వహించనున్న వేడుకలలో భాగంగా తొలిసారి హెలికాప్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జిల్లా కలెక్టరెట్ సమావేశం మందిరంలో శుక్రవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రథసప్తమి ఉత్సవాలను మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఘనంగా శోభ యాత్ర, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. సామూహిక సూర్య నమస్కారాలతో వేడుకలు ప్రారంభమవుతాయని, మున్సిపల్ ఉన్నత పాఠశాల మైదానంలో వాలీబాల్, కర్రసాము, సంగిడీలు, ఎద్దుల బండ్ల పోటీలు, వెయిట్ లిఫ్టింగ్ వంటి గ్రామీణ క్రీడలు నిర్వహిస్తామని, అలాగే డచ్ బిల్డింగ్ వద్ద క్రాకర్స్ షో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెలికాప్టర్ నిర్వాహకులకు సైట్ చూపించడం జరిగింది. హెలికాప్టర్ నిర్వహణకు సంబంధించి చేపట్టవలసిన భద్రాతా చర్యలపై సమీక్షించారు. నిర్వహణకు సంబంధించి నిబంధనల విధిగా పాటించాలన్నారు. వెబ్సైట్ లో టికెట్ బుకింగ్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు, అలాగే ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. టికెట్ తీసుకున్న యాత్రికులు ఎలా హెలిపేడ్ కి చేరుకోవాలి, వారికి వేచి ఉండేందుకు కావలసిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎపిఈపిడిసిఎల్ డచ్ బిల్డింగ్ వద్ద విద్యుత్ అందుబాటులో ఉండేలా, అలాగే మునిసిపల్ అధికారులు పరిసరాలు పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సాయి ప్రత్యూష, డ్వామా పిడి సుధాకర్‌రావు, కొవ్వాడ ప్రత్యేక ఉప కలెక్టర్ లక్ష్మణరావు, జిల్లా విపత్తు నివారణ అధికారి మోహన రావు, ఎ ఈ సురేష్ సంబంధిత అధికారులు సిబ్బంది హాజరైయారు.

ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు..బ్రోచర్ విడుదల

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు ఫిబ్రవరి ఏడవ తేదీ నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆముదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించ నున్నట్లు రంగస్థలం కళాకా రుల సంఘం అధ్యక్షులు తమ్మినేని విద్యాసాగర్ తెలి పారు. ఇందుకు సంబంధించి బ్రోచర్ ను శుక్రవారం స్థానిక పాలపోలమ్మ తల్లి అమ్మవారి ప్రాంగణంలో కళాకారుల బృందం విడుదల చేశారు. ఈ సందర్భంగా మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలను వివరిం చారు. ఏడో తేదీ శు క్రవారం ఏడు గంటలకు ఎస్వీఎస్ స్కూల్స్ ఆముదాలవలస వారి సౌజన్యంతో శార్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం వారిచే "కొత్త పరిమళం" నాటిక మొదటి ప్రదర్శనగా అందిం చనున్నారు. అదే రోజు ఎనిమిది గంటలకు శ్రీ సాయి ఆర్ట్స్ సనపల అన్నాజీ సౌజన్యంతో "జనరల్ బోగీలు" రెండవ ప్రదర్శన ఇవ్వనున్నారు. ఎనిమిదో తేదీ రాత్రి 7 గంటలకు పాత్రుని పాపారావు సౌజన్యంతో విశ్వ శాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారిచే " స్వేచ్ఛ" నైతిక ప్రదర్శించబడును. అదే రోజు రెండో ప్రదర్శనగా పందు క్రియేషన్స్ వారిచే "పక్కింటి మొగు డు" నాటికి ప్రదర్శించమన్నారు. మూడవ ప్రదర్శనగా పి తాతయ్యలు సౌజన్యంతో అమరావతి ఆర్ట్స్ గుం టూరు వారిచే "చిగురు మేఘం" నాటిక ప్రదర్శించను న్నారు.9వ తేదీ రాత్రి మొదటి ప్రదర్శనగా మేకా శ్రీని వాస్ సౌజన్యంతో అభినయ ఆర్ట్స్ గుంటూరు వారిచే "ఇంద్రప్రస్థం" నాటిక ప్రదర్శించనున్నారు. రెండో ప్రద ర్శన అశోక పబ్లిక్ స్కూల్ సౌజన్యంతో ఈపు అప్పల స్వామి స్మారక నాటక సేవా సమాజం విజయనగరం వారిచే "8వ అడుగు" నాటిక తో పాటు మూడో ప్రద ర్శనగా" "నిశ్శబ్దమా నీ ఖరీదు ఎంత" ఇకను ప్రద ర్శించనున్నారు. న్యాయ నిర్ణేతలుగా బరంపురం, చిలకలూరిపేట, గుంటూరు కళాకారులు వ్యవహ రించమన్నారు. ఎంపిక చేసిన వారి కి మొదటి, రెండ వ, మూడవ, బహుమతులు కళా రంగ ప్రముఖులచే అందించనున్నారు. ఈ బ్రోచర్ విడుదల లో పివి ప్రతా ప్ కుమార్, పాత్రుని పాపారావు, అన్నాజీరావు, రాముల నాయుడు, కే సంజీవ రావు, బొడ్డేపల్లి జనార్ధన రావు, బి వెంకటరమణ, రంగస్థలం కళా కారులు ఉన్నారు.

ఆర్డీవోకు దళ్ళవలస వీఆర్వో సరెండర్

విశాలాంధ్ర - పొందూరు : మండలం దళ్ళవలస వీఆర్వో తవుడు పై పలు ఆరోపణలు నేపథ్యంలో తహసీల్దార్ వెంకటేష్ రామానుజులు గురువారం రాత్రి శ్రీకాకుళం ఆర్డీవోకు వీఆర్వోను సరెండర్ చేసారు. గతంలో పొందూరు వీఆర్వోగా పనిచేసి పలు ఫిర్యాదులు వున్నాయి. వీటన్నిటిపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ తహసీ ల్దార్ వెంకటేష్ రామానుజులుకు ఆదేశాలు జారీ చేసారు. ఫిర్యాదులు, ఆరోపణలు పై విచారణ జరిపిన తహసీల్దార్ ఆరోపణలు ఆధారలతో నిరూపణ కావడంతో కలెక్టర్కు పూర్తిస్థాయి నివేదిక అందించారు. నివేదిక మేరకు క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌కు కలెక్టర్ ఆదేశించడంతో వీఆర్వోను శ్రీకాకుళం ఆర్డీవోకు సరెండర్ చేసినట్లు తహశీల్దార్ వెంకటేష్ రామానుజులు తెలిపారు.

గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

విశాలాంధ్ర - టెక్కలి/కోటబొమ్మాళి : వాహనాలు తనిఖీలలో ఐదు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు టెక్కలి రూరల్ సీఐ కె శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కోట బొమ్మాళి పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. పోలీస్ స్టేషన్లో అదుపులోకి తీసుకున్న నిందితులను మీడియా ముందు హాజరపరిచారు. అనంతరం సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో జర్జంగి సమీపంలో వాహన తనిఖీలు నిర్వ హిస్తున్న సమయంలో ఐదు కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. సారుకోట మండలానికి చెందిన వ్యక్తితోపాటు కేరళ, రాజస్థాన్, అస్సాం రాష్ట్రాలకు చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఆయనతోపాటు ఎస్సై పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఖరీఫ్ ధాన్యం కొనుగోలు తుది అంచనా 14 వేలు టన్నులు

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలంలో 24 రైతు సేవా కేంద్రాలకు గాను 22 రైతు సేవా కేంద్రాలలో 2024 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు తుది అంచనా 14000 టన్నులు ఉండగా 31 జనవరి 2025 తారీకు వరకు 11300 టన్నులు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేపట్టడం జరిగిందని మండల తహసీల్దార్ బి.అప్పలస్వామి మరియు మండల వ్యవసాయ అధికారి బి.నరసింహమూర్తి వివరించారు. ఇంకనూ మిగిలిన రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని రైతు సేవ కేంద్రాలు వారీగా సేకరించగా 900 మంది రైతులకు చెందిన 1955 టన్నులు సేకరణకు ఉన్నవని తేలిందని ఉన్నతా ఉన్నతాధికారులకు నివేదించారు.

జీవో 117 రద్దు పేరిట విడుదల చేసిన గైడ్లైన్స్ అధికారులు సమగ్రంగా అమలు చేయాలి : ఏపీటీఎఫ్

విశాలాంధ్ర - హిరమండలం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో 117 రద్దు పేరిట విడుదల చేసిన గైడ్లైన్స్ అధికారులు సమగ్రంగా అమలు చేయకపోతే మొత్తం పాఠశాలలు మూతపడే పరిస్థితి వస్తుందని ఎపి టిఎఫ్ సభ్యుల బృందం హిరమండలం వారు దీనిని సరిచేయాలని శుక్రవారం పత్రికా ముఖంగా తెలియ జేశారు. విద్యార్థులను తరలించడానికి వీలు కాని పాఠశాలలను యధాతథంగా కొనసాగించాలని, వాటిని దూరంగా ఉన్న పాఠశాలల్లో కలిపి 1,2 తరగతులు మాత్రమే కొనసాగించడం వలన భవిష్యత్తులో అవి కూడా మూతపడే పరిస్థితి ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఈ తరలింపు ప్రక్రియకు బదులుగా తల్లికి వందనం లాంటి ప్రభుత్వ పథకాలను కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారికి మాత్రమే అమలు చేయడం లేదా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కంటే ఎక్కువ ఆర్థిక లబ్ధిచేకూర్చడం వలన ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని చెప్పారు. కొత్తపేట లాంటి పాఠశాలను దాదాపు రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న గులుమూరు పాఠశాలలో మూడు నాలుగు,ఐదు తరగతులను కలిపి మోడల్ ప్రైమరీగా మార్చడాన్ని స్థానిక ప్రజలు, విద్యా కమిటీ వ్యతిరేకించడం వలన దీనిని మరొకసారి పునః పరిశీలిన చేసి, తరగతుల తరలింపు ప్రక్రియ ఆపాలని ఏపిటిఎఫ్ మండల అధ్యక్షులు ఆగదల సింహాచలం, ప్రధాన కార్యదర్శి ముద్దాడ వేణుగోపాలరావు, గౌరవ అధ్యక్షులు కోర్న్ సింహాచలం,మండల ఏపీటీఎఫ్ సభ్యుల బృందం కోరుతున్నారు.

నేటి నుండి మూడు రోజులు పాటు వీరబ్రహ్మేంద్ర స్వామి ఉత్సవాలు

విశాలాంధ్ర - జలుమూరు : సారవకట మండలం కిన్నెరవాడ గ్రామంలో కొలువైయున్న శ్రీ మద్దిరాట పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వార్షికోత్సవాలు శనివారం నుండి మూడు రోజులు పాటు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు కే సిద్దయ్య స్వామి తెలిపారు. ప్రతి ప్రాంతం నుండి స్వామి వార అభిమానులు భక్తులు వస్తారని ప్రత్యేక పూజలు చేపట్టి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరిస్తారన్నారు. ఆదివారం భారీస్థాయిలో సత్సంగచ్చు కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు సైకిల్ యాత్ర

విశాలాంధ్ర - కవిటీ : దేశంలో రోజు రోజుకు చెట్లు లేక పర్యావరణంకు ముప్పువాటిల్లుతుందని కలకత్తాకు చెందిన పరిమల్ కాంజీ అనే వృద్ధుడు ఆందోళన వ్యక్తం చేశారు. చెట్లు లేకపోవడంతో సకాలంలో వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దేశం కాలుష్యంలోకి వెళుతుందని ఇది మానవ మనుగడకు ప్రమాదమని, ప్రతీ గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆకాం క్షిస్తు గ్రామాల్లో చెట్లు పెంపకంపై అవగాహన కల్పిస్తూ కలకత్తా నుండి బెంగుళూరు, కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేస్తూ జాతీయ రహదారి పక్కన్న ఉన్న గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాడు. ఆయన్ని ఆయా గ్రామస్తులు అభినందిస్తున్నారు. సైకిల్ యాత్రను కలకత్తా నుండి బెంగుళూరు, కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, కన్యామరిలో ముగిస్తానని తెలిపారు.

ప్రజల మనసులను గెలిచిన అధికారి సూర్యానారాయణరెడ్డి

ఉద్యోగ విరమణ ఆత్మీయ సత్కార వేడుక

విశాలాంధ్ర - మందస : ప్రజల మనసులను గెలిచిన అధికారి సూర్యానారాయణ రెడ్డి అని విజయనగరం డిప్యూటీ సి.ఈ.ఓ వెంకట్ రామన్ పేర్కొన్నారు. శుక్రవారం మందస ఎంపీడీఓ పైల సూర్యనారాయణ రెడ్డి ఉద్యోగ విర మణ ఆత్మీయ సత్కార వేడుక ఎంపీడీఓ రమేష్ నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీలు ఉద్యోగ విరమణలు ఏదో ఒక రోజు తప్పదని అయితే కొందరు ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేసి విశ్రాంతి తీసుకున్నా, ప్రజల మనసుల్లో మాత్రం పదిలంగా ఉంటారని అన్నారు. వారు తమ సర్వీస్ కాలంలో ప్రజలకు చేసిన సేవలే ఇందుకు కార ణమని, ప్రజల మనసుల్లో చోటు సంపాదించడం అందరికీ సాధ్యం కాదన్నారు. అలాంటి వారిని నేటి కాలంలో వేళ్ళపై లెక్కపెట్టవచ్చు. అటువంటి వారిలో ఒకరే మన" పైల సూర్యనారాయణ రెడ్డి అని కొనియాడారు. మంచి అధికారిగా ఎంతో గుర్తింపు ఉన్న ఈయన అనేకమార్లు ఉత్తమ ఎంపీడీవోగా అవార్డులు, రివార్డులు అందు కున్నారని గుర్తు చేశారు. పని చేసిన అన్ని మండలాలలో సైతం తన విధులను సక్రమంగా నిర్వహించి అటు ప్రజల నుండి, ఇటు అధికారుల నుండి మన్ననలు పొంది తనదైన పరిపాలన తో ప్రజలకు దగ్గరయ్యారన్నారు. తన సర్వీస్ మొత్తం ప్రజాసేవలో విజయవంతంగా పూర్తి చేయ గలిగారన్నారు. ఈ సందర్భంగా పైల సూర్య నారాయణ రెడ్డి ఆయన సతీమణి పైల రజిని లకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సోదరుడు పైల తాతారెడ్డి కుమార్తె డా.హర్షిత రెడ్డి, కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి, ఎస్ టి.ఓ.బి కళ్యాణ్ చక్రవర్తి, ఏ.పి.డి శ్రీనివాస్ రెడ్డి, కవిటి, కంచిలి, రణస్థలం, కోటబొమ్మాళి ఎంపీడీఓలు శ్రీనివాస్ రెడ్డి, తిరుమల రావు, ఈశ్వరరావు, పణింద్ర కుమార్, మందస తహసీల్దార్, వ్యవసాయాధికారి నాగరాజు, మందస మండల పరిషత్ పరిపాల నాధికారి బి.బుషేశ్వరరావు, పంచాయతీరాజ్ డిఈఈ రవి, దేవేంద్ర వర్మ, లండ శ్రీనివాసరావు, మరియు వివిధ మండలాల నుంచి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, మందస మండల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, అభిమానులు పాల్గొన్నారు.

ఆరుగురు ఫీల్డ్ అసిస్టెంట్‌లపై సస్పెన్షన్ వేటు

విశాలాంధ్ర - మందస : ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి నిర్వహించిన ఆడిట్ లో ఆరోపణలను ఎదుర్కొంటున్న ఆరుగురు ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఎపిడి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం సస్పెండ్ చేశారు. మందస మండలంలో ఆరుగురు విధులు నిర్వహిస్తున్న తీరుపై అడిట్ నిర్వహించి రాంపురం పంచాయతీలో-1 మందస పంచాయతీలో-1 సరియపల్లి పంచాయతీలో -1 బేతాళపురం పంచా యతీలో - 2 పొత్తంగి పంచాయతీలో - 1ఫీల్డ్ అసిస్టెంట్లులకు సస్పెండ్ పత్రాలు అందాయని మందస ఏపీఓ హరికృష్ణ తెలియజేశారు.

ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి

విశాలాంధ్ర - కవిటి : ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లోల్ల రాజేష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రాజపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ ఆలయ ప్రతిష్ట కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం ఆలయ కమిటీ సభ్యులు రాజేష్‌కు సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు శుభలేఖను అందజేసిన ఎమ్మెల్యే గోవిందరావు

విశాలాంధ్ర - హిరమండలం : శుక్రవారం ఉండవల్లిలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తనయుడు డాక్టర్ సాయి గణేష్ వివాహ శుభలేఖను అందజేశారు. 16-2-2025 వ తేదీన పాతపట్నం నియోజకవర్గ కేంద్రం లో డాక్టర్ సాయి గణేష్ వివాహం జరుగుతుందని మీరు తప్ప కుండా విచ్చేసి వదూ వరులను దీవిం చాలని సీఎంను కోరినట్లు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. ఎమ్మెల్యే వెంట డాక్టర్ సాయి గణేష్ (కుమారుడు) ఉన్నారు.

కుష్ఠ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - టెక్కలి : విద్యార్థులు సామాజిక బాధ్యతగా కుష్ఠ వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలని సచివాలయం 1 ఏఎన్ఎం పాపయమ్మ అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ టి గోవిందమ్మ ఆధ్వర్యంలో లెప్రసి వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాపయమ్మ మాట్లాడుతూ కుష్ఠ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు,కుష్ఠ వ్యాధి చికిత్స పై అవగాహన కల్పిస్తూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.కుష్ఠ వ్యాధి తొలి దశలోనే గుర్తించి సమాజంలో ఇతరులకు సోకకుండా నివారణ చర్యలు చేపట్టాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బి.సతీష్ కుమార్, రామారావు, జనార్ధన రావు, సుగుణాధనరావు, తదితర అధ్యాపకులు, సచివాలయ వన్ ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి అమలు

రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున శ్రీకాకుళం జిల్లా పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్, 10వ తేదీ వరకు నామినేషన్ల సమర్పణ, 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణ, 27న పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని.. మార్చి 8న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. 2024 డిసెంబర్ 30న ప్రచురించిన తుది ఓటరు జాబితా ప్రకారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలో శ్రీకాకుళం జిల్లా వరకు గాను 31 కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లా పరిధిలో 4829 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో పురుషులు 3275, కాగా మహిళా ఓటర్లు 1554 మంది ఉన్నారని పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు నామినేషన్ ప్రక్రియ ముగియడానికి పది రోజుల ముందు వరకు అనగా జనవరి 31వ తేదీ సాయంత్రం 03.00 గంటల వరకు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని అధికారులు, నాయకులకు సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల సక్రమ నిర్వహణకుగాను నోడల్ టీమ్లను ఏర్పాటు చేసామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లం ఘిస్తే చర్యలు తప్పవని, ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన అనుమతులను వివరించారు. సమావేశంలో రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, టిడిపి నుంచి పీఎంజే బాబు, కాంగ్రెస్ నుంచి కెవిఎల్ఎస్.ఈశ్వరి, బీఎస్పీ నుంచి లాసా సోమేశ్వరరావు, వైయస్సార్సీపీ నుంచి రౌతు శంకరరావు, బిజెపి నుంచి సురేష్ సింగ్ పాల్గొన్నారు.

స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ నంది పురస్కారానికి చలపరాయి

విశాలాంధ్ర - కవిటి : శాస్త్రీయ సంగీతం,మృదంగం, కళా రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు గాను స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారానికి ఎంపిక అయినట్లు కపాసుకుద్ది గ్రామానికి చెందిన ప్రముఖ మృదంగం కళాకారుడు చలపరాయి వినోద్ కుమార్ తెలిపారు. కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు- 2025 నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా చలపరాయి వినోద్ కుమార్ ను శాస్త్రీయ సంగీతం మృదంగ కళా రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు గాను స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్కుమార్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు మండలి లక్ష్మణబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అద్దంకి నాగరాజు కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయ సమన్వయకర్త వేములవాడ రాధిక ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలు ఫిబ్రవరి రెండవ తేదీన ఆదివారం రోజున ఉదయం ప్రధానోత్సవ కార్యక్రమంలో తుమ్మనపల్లి కళాక్షేత్రం విజయవాడలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులు శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్,యలమంచిలి సుజనా చౌదరి, బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహనరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశర్మ చేతుల మీదుగా జాతీయ పురస్కారాన్ని అందజేయనున్నట్లు తెలిపారు.

అయోడిన్ లోపంతో పిల్లలకు అనర్థాలే.. లోపంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - పొందూరు : తాడివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ (ఎల్‌జీడీ) ఢిల్లీ వారిచే శుక్రవారం అయోడిన్ లోపం వల్ల పిల్లలకు ఎటు వంటి అనారోగ్యాలు వస్తాయనే దాని గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఐజీడి శ్రీకాకుళం జిల్లా కో ఆర్డినేటర్ కే. శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీకాకుళం ఐదు మండలాలను 40 గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ఆశీర్వాద స్మార్ట్ ఇండియా ఆర్థిక సహాయంతో చేస్తున్న కార్యక్రమాలు గురించి వివరించారు. అలాగే రిసోర్స్ పర్సన్ అయినటువంటి విజయనగరం జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ అయోడిన్ తీసుకోకపోతే డ్రై స్కిన్, ఎదుగుదలలో లోపం, థైరాయిడ్, బలహీనత, రక్తహీనత అనేది ఏర్పడుతుందని దాన్ని నిర్మూలిం చుటకు ఆయోడిన్ సాల్ట్ ను మాత్రమే వాడాలని ఆకుకూరలు,పప్పు దినుసులు, పాలు, గుడ్లు,డ్రై ఫ్రూట్స్ నిత్యము తగు మోతాదులో తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. అనంతరం పిల్లలకు ఆరోగ్య విషయాలపై క్విజ్ నిర్వహించి గెలిచిన పిల్లలకు ప్రధానోపాధ్యాయులు బల్ల కంటయ్య, ఉపాధ్యాయ సిబ్బంది, విజయనగరం జిల్లా డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ అశోక్ చేతుల మీదుగా పిల్లలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఏంలు మరియు ఆశ వర్కర్స్ మరియు అంగన్వాడి టీచర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చరిత్రలో మీకో పేజీ ఉండాలి : డీఈఓ తిరుమల చైతన్య

విశాలాంధ్ర - పలాస : చరిత్రలో ప్రతి విద్యార్థికి ఒక పేజీ ఉండాలని ఆ దిశగా క్రమశిక్షణతో చదువు కోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ సదాశివుని తిరు మల చైతన్య అన్నారు. శుక్రవారం మండలం బ్రాహ్మణతర్లా - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తిరుమల చైతన్య సందర్శించారు. ఈ సందర్భంగా పది, ఇంటర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కొడితే సిక్స్ కొట్టాలి రా, గతంలో ఏనుగు కుంభస్థలాన్ని కొట్టాలి అంటారు అంటే మన ఆశయాలు, ఆలోచనలు ఉన్నంతగా ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలు చేరుకోగలమని, దానికి సరైన ప్రణాళిక, సమయ పాలన, క్రమశిక్షణ ఎంతో అవసరమని, నువ్వు గెలిచినప్పుడు మాత్రమే ప్రపంచం నిన్ను గుర్తిస్తుందని, నీవెంట నడుస్తుందని, నువ్వు ఎలా ఉండాలో నువ్వే నిర్ణయించుకోవాలి దానికి తగ్గట్టు సాధన కూడా చెయ్యండి ఇష్టపడి చదవండి ఊరికే ఏది రాదని అన్నారు. ఫాస్ట్ ఫుడ్స్‌కి దూరంగా ఉంటూ, పోషకాహారం తీసుకొని, సుమారు ఏడు గంటలు నిద్రపోతూ, ఒత్తిడిని అధిగామిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న మహానుభావులులా చరిత్ర లో మీకో పేజీ ఉండాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు ఎస్వీ రమణారావు, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

వీధి బాలలకు కొత్త ఉదయం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : వీధి బాలల రక్షణ, సంక్షేమం కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసి నాయుడు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ వద్ద ఉన్న వీధి బాలల సదనాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సుమారు 72 మంది బాలలతో మాట్లాడుతూ మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలంటే క్రమశిక్షణకు తోడు నాణ్యమైన విద్య దోహదపడతాయని చెప్పారు. భిక్షాటన, మాదక ద్రవ్యాల దుర్వినియోగం వంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలంటే ఏమిటో స్పష్టంగా తెలుసుకొని ఉండాలని అన్నారు. ఐసిడిఎస్ పీడీ బి శాంతి శ్రీ మాట్లాడుతూ 1098 ద్వారా వివిధ సందర్భాల్లో నిర్వహించిన దాడుల్లో గుర్తించిన అనాథలైన బాలలను ఈ బాల సదన్ లు పరిపూర్ణమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతున్నాయని అభినందించారు. బాలలు నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తగిన శిక్షణ, సహాయ సహకారాలను అందిస్తున్నామని వివరించారు. ఐసిపిఎస్ అధికారి రమణ, డి సీతారాములు, సమగ్ర శిక్ష సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్.... ఫ్లెక్సీలు తొలగింపు

విశాలాంధ్ర - టెక్కలి : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. శుక్రవారం టెక్కలి పట్టణంలోని పాత బస్టాండ్, అంబేద్కర్ జంక్షన్ వంటి వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను పంచాయతీ అధికారులు ఆధ్వర్యంలో కార్మికులు తొలగించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ నాయకులకు సంబంధించిన ప్రకటనలు పెక్సీలను తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

కిల్లాంలో 46 మందికి కంటి పరీక్షలు

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలోని కిల్లాం గ్రామంలోని సచివాలయంలో శుక్రవారం మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాకివలస నేత్ర వైద్యులు, డా.బాలగంగాధర్ రాజు సుమారు 46 మంది వృద్ధులకు కంటి పరీక్షలు చేశారు. వీరిలో ఎనిమిది మంది వృద్ధుల కంటిలో శుక్లాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరందరికీ ఉచితంగా నేత్ర చికిత్సలు చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థినిపై దాడి...ప్రభుత్వ ఉమెన్స్ కాలేజీ ఆవరణలో ఘటన

కలెక్టర్ క్షేత్ర స్థాయి విచారణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం నగరంలో గల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం డిగ్రీ చదువుతున్న విద్యార్థినిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. తీవ్ర గాయాలతో గురు వారం రాత్రి కాలేజీలో ఆవరణలో అప స్మారక స్థితిలో ఉన్న విద్యార్థినిని గుర్తించిన స్థానికులు హాస్టల్ వార్డెన్‌కు సమాచారం ఇవ్వడంతో హాస్టల్ వార్డెన్ పోలీసులకు తెలియజేశారు. దీంతో పోలీసులు అక్కడికి వెళ్లి విద్యార్థినిని వైద్యం కోసం రిమ్స్ ఆసుపత్రికి తరలించడంతోపాటు ఘటనకు గల కారణాలపై విచారణ చేపడుతున్నారు. ఘటనా స్థలంలో పుస్తకాలు, చెప్పులు, బ్యాగు పడిఉండడంతో పాటు విద్యార్థిని శరీరంపై గాయాలు ఉండడాన్ని పరిగణలోకి తీసుకొని భిన్న కోణాల్లో పోలీసులు విచారి స్తున్నారు. క్లూస్‌టీం ఆధారాలు సేక రించింది. విద్యార్థిని తల్లిదండ్రులు ఘటనా స్థలానికి చేరుకొని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కళాశాలకు శుక్రవారం వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పోలీసులకు, కళాశాల ప్రిన్సిపాల్‌కు వివరాలు అడిగి తెలుసుకొని అనంతరం రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బాధితురాలిని విశాఖ మెడికవర్ హాస్పిటల్‌కు తరలించారు. కళాశాల ప్రాంగణంలో అపరిశుభ్రంతో పాటు సీసీ కెమెరాలు లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

- విద్యార్థినిపై దాడి ఘటనపై మంత్రి అచ్చెన్న సీరియస్

- దాడికి పాల్పడ్డ వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఎస్పీకి ఆదేశం

నగరం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చివరి ఏడాది బీఎస్సీ చదువుతున్న విద్యార్థిని దాడి ఘటనలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సీరియస్‌గా స్పందించారు. తక్షణమే ఈ ఘటనపై విచారణ చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. దాడికి పాల్పడిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి, శ్రీకాకుళం డీఎస్పీ వివేకానందతో ఫోన్ లో మాట్లాడారు. అలాగే బీసీ సంక్షేమ శాఖ అధికారులకు ఘటనా సంస్థలంకు వెళ్లి బాధితురాలితో మాట్లాడి నివేదిక అందించాలని ఆదేశించారు. బాలికకు మెరుగైన వైద్యం అందించాలని శ్రీకాకుళం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు.

చెరకు లారీ... ఆర్టీసీ బస్ ఢీ తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస సీఎస్సీ రోడ్డు వైయస్సార్ కూడలి వద్ద శ్రీకాకుళం నుండి సంకిలి వెళుతున్న చెరకు లారీ శ్రీకాకుళం వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. ఓవర్ బ్రిడ్జి మలు పు వద్ద శుక్రవారం ఈ ప్రమాదం జరిగింది. బ్రిడ్జి టౌన్ లో చెరకు లారీ రావడంతో అదుపు తప్పి బయట ఉన్న చెరకు బొద్దులను బస్ రాసుకు పోయింది. దీం తో అద్దాలు పగిలి చెరకు గెడలు క్యాబిన్లోకి గుచ్చుకు పోయాయి. డ్రైవర్లు చాకచక్యంగా నిలపు చేయడం తో పెద్ద ప్రమాదం త్రుటిలో తప్పింది. అప్పటికే బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారు. అద్దం పగిలిన శబ్దానికి అక్కడవున్న వారు ఉలిక్కి పడ్డారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్వల్ప గాయాలు తొ డ్రైవర్ బయటపడ్డారు. పెద్ద ప్రమాదం తప్పడంతో ప్రయాణి కులు ఊపిరి పీల్చుకున్నారు.

మెట్టక్కివలసలో పశువైద్య కేంద్రంకు స్థల పరిశీలన

విశాలాంధ్ర - ఆమదాలవలస : మెట్టక్కివలస ప్రధాన కేంద్రంగా పశు పోషకులు సమస్యల పరిష్కారం కోసం గ్రామీణ పశు వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు శుక్రవారం రెంట్ ఫ్రీ భవనాన్ని పరిశీలించారు. స్థానిక శాసన సభ్యులు కూన రవి కుమార్ ఆదేశాలు మేరకు పశు ఆరోగ్య కేంద్రం ఏర్పా టు చేసేందుకు పశు వైద్య సంచాలకులు తోపాటు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని విద్యాసాగర్, కొండబాబు, నాగళ్ళ మురళి ధర్ మున్సి పాలిటీ పరిధిలోని భవనాన్ని పరిశీలించారు. ఈ భవ నం పశు ఆరోగ్య కేంద్రానికి అనువైనదిగా పశువైద్య సంచా లకులు అంగీకరించడంతో అందుకు కావలసిన సామాగ్రిని సంబంధిత అధికారులు సమకూర్చను న్నారు. మున్సిపాలిటీకి చెందిన ఖాళీ భవనానికి వసతులు ఉన్నందున ఆ భవనంలోనే వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అందుకు సంబంధించిన సామా గ్రిని అందించేందుకు వైద్యుల అంగీకరించారు. ఈ ప్రాంతంలో ఉన్న రైతుల పశువులకు ఈ కేంద్రంలో చికిత్సలు నిర్వహించ నున్నారు. మెట్టక్కివలస ప్రధాన కేంద్రంగా ఒక నూతన గ్రామీణ పశుఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మెట్టక్కి వలస లో ఖాళీగా ఉన్న భవనాలను పరిశీలించి అందులో ఒక భవనం నకు అన్నివసతులు ఉన్నందున ముని సిపాలిటీ తీర్మానం మరియు ఫర్నిచర్ ను తానే స్వ యంగా ఇస్తానని హామీ ఇస్తూ ఈ రెండిటికి కావల సిన తీర్మానాలను రూపొందించి ప్రభుత్వానికి అంద జేయడానికి చర్యలు తీసుకోవాలని మునిసిపల్ అధి కారులను ఆదేశించారు. మున్సిపల్ ఆఫీక తమ్మినేని గోవింద మరియు మెట్టక్కివలస మున్సిపల్ పరిధి లోని సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు తొలగించిన పంచాయితీ ఈఓ ద్రాక్షాయిణి

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక మేజర్ పంచాయితీ ఈ.ఓ. పి.ద్రాక్షాయిణి శుక్రవారం పట్టణంలో పలు ఫ్లెక్సీలు పంచాయితీ సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా ఆమె విశాలాంధ్రతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ షెడ్యూలు విడుదల చేయటంతో ఫ్లెక్సీలు తొలగిస్తున్నామని, అలాగే పంచాయితీ పరిధిలో పలు రాజకీయ నాయకులకు చెందిన విగ్రహాలకు ముసుగులు వేయించామన్నారు. జనవరి 29వ తేదీ నుండి ఎన్నికల కోడ్ మార్చి నెల 8వ తేదీ వరకూ అమలులో ఉంటుందన్నారు. అలాగే ఫిబ్రవరి 3వ తేదీ నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించటం జరుగుతుందని తెలిపారు. అంతేకాక ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ నిర్వహిస్తారని, కౌంటింగ్ మార్చి 3వ తేదీన జరుగుతుందన్నారు. అంతవరకూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పలు రాజకీయ పార్టీలకు చెందిన బ్యానర్లు, ఫ్లెక్సీలు తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సేవకు చిరునామ స్వర్గీయ గొలివె అప్పారావునాయుడు

- రక్తదానం అభినందనీయం

- ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ గొండు గంగాధర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రజా సేవకు చిరునామాగా స్వర్గీయ గొలివె అప్పారావు నాయుడు చేసిన సేవలు నిలుస్తాయని ప్రముఖ వైద్యులు గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ నిపుణులు డాక్టర్ గొండు గంగాధర్ పేర్కొన్నారు. స్వర్గీయ గొలివె అప్పారావు నాయుడు నాలుగవ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రెడ్ క్రాస్ కేంద్రంలో ఏర్పాటుచేసిన రక్తదాన కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. వర్ధంతి సందర్భంగా రక్తదానం కార్యక్రమం నిర్వహించడం సమాజంలో చైతన్యం కలిగించే అంశమని, ఇటువంటి సమాజ హితమైన కార్యక్రమాలు చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన యువతను అభినందించారు. స్వర్గీయ గొలివె అప్పారావు నాయుడు తనయుడు శ్రీకాకుళం సిటిజన్ ఫోరం కార్యదర్శి జీవిఎల్ నర్సు నాయుడు మాట్లాడుతూ తన తండ్రి కోటబొమ్మాళి మండలం రేగులపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా, ఉత్తమ కాంట్రాక్టర్ గా, గ్రామ మునసబు, గ్రామ కరణం లాంటి అనేక ప్రజాహిత పదవులను నిర్వహించి సమర్థవంతమైన పరిపాలనతో ప్రజలకు ఎనలేని సేవలు అందించారని అన్నారు. తన తండ్రి వర్ధంతి కార్యక్రమానికి రక్తదానం చేసిన రక్త దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ, కార్యక్రమానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్ మోహన్ రావు మాట్లాడుతూ నర్సు నాయుడు తన తండ్రి చేసిన సేవలకు గుర్తుగా ప్రతి ఏటా రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తుంటారని అందులో భాగంగా ఈ ఏడాది కూడా నాలుగవ వర్ధంతి సందర్భంగా రక్తదానం నిర్వహించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి కార్యక్రమాలలో రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ గొండు గంగాధర్ కు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారి బలివాడ.మల్లేశ్వరరావు, లైన్స్ క్లబ్ సీనియర్ ఆఫీసర్ నటుకుల మోహన్, డాక్టర్ నిక్కు అప్పన్న, లుకలపు గోవిందు, రెడ్ క్రాస్ సభ్యులు పెంకి చైతన్యకుమార్, కే.సత్యనారాయణ, జి రమణ, రక్తదానం చేసిన యువత, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాతపట్నం అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం

విశాలాంధ్ర - హిరమండలం/జలుమూరు : మండల కేంద్రం పాతపట్నంలో కొలువైన శ్రీ నీలమణి అమ్మవారిని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులుగా నీ అమ్మకం జరిగిన సిరిపురం తేజేశ్వరరావు మెట్టు మొదటిగా పాతపట్నం విచ్చేసిన సందర్భంగా అమ్మవారిని మరియు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించారు. వందలాదిమంది అభిమానుల మధ్య ఆయన కార్యకర్తలు జరిగే ప్రజా సంక్షేమ కోరిన ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ అని తేజేశ్వరరావు అన్నారు. నన్ను గౌరవించి వచ్చిన అభిమానులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

అంతర వర్సిటీ బాల్ బాడ్మింటన్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : అలగప్పా యూనివర్సిటీ (తమిళనాడు) లో జరుగనున్న ఆల్ ఇండియా అంతర యూనివర్సిటీ బాల్ బాడ్మింటన్ (పురుషులు, మహిళలు) ఛాంపియన్ షిప్ పోటీల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ తరఫున పాల్గొనే క్రీడాకారుల ఎంపిక వర్సిటీ ఆవరణలో శుక్రవారం జరిగింది. ఈ ఎంపిక ప్రక్రియలో వర్సిటీ అనుబంధ కళాశాలల నుంచి 20 మంది విద్యార్థులు, 15 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఇందులో ఏడుగురు విద్యార్థినులను, 10 మంది విద్యార్థులను ఎంపికచేశారు. సెలక్టర్ వి.రాజ్‌కుమార్, బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు ఎం.మధు, కె. మోహన్, స్పోర్ట్స్ డీన్ డాక్టర్ వి.రవికుమార్, పీడీలు డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, డాక్టర్ ఎ. భాస్కర్ పర్యవేక్షణలో ఈ ఎంపిక ప్రక్రియ జరిగింది. ఈ పోటీలు ఈ ఏడాది మార్చి 29 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఎంపికైన క్రీడాకారులను వీసీ ప్రొఫెసర్ కెఆర్ రజని, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సుజాత అభినందించారు.

త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - టెక్కలి : మేజర్ పంచాయితీలో స్థానిక ఎన్టీఆర్ నగర్ కాలనీలో వారం రోజులుగా త్రాగునీరు లేక స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై పంచాయితీ ఈఓ కె.వివి జగన్నాధరావు స్పందించి శుక్రవారం పంచాయితీ కార్మికులతో ఏం జరిగింది నీరు ఎక్కడ జామవుతుందోనని కనుక్కొనేందుకు చర్యలు చేపడుతున్నారు. గత మూడు నాలుగు రోజుల క్రితం ఈ సమస్య నా దృష్టికి వచ్చిందని, వెంటనే సంబంధిత కార్మికులకు ఈ సమస్య పరిష్కారానికి పంపించడం జరిగిందని అన్నారు. అయితే 1వ లైన్ నుండి 11, 15 లైన్ వరకు నీరు వస్తుందని, కొన్ని కొళాయిలు మాత్రం రావడం లేదని పూర్తిగా రాకపోతే సమస్య ఎక్కడుందోనని పరిష్కరించే వాళ్ళమని కొన్ని వీధులకి రావడం కొన్ని వీధులకు రాకపోవడంతో సమస్య వారం రోజులు వరకు తెలియలేదని తెలిపారు. త్రాగునీటి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపడుతున్నట్లు త్వరలోనే అన్ని వీధులకు త్రాగునీరు అందజేస్తామని ఈఓ జగన్నాధరావు తెలిపారు.

అంకితభావానికి బివిఎస్ ప్రసాద్ సేవలు నిదర్శనం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : పశు సంవర్ధక శాఖలో గజిటెడ్ ఆఫీస్ మేనేజర్ గా సుదీర్ఘకాలం సేవలందించిన బివిఎస్ ప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా గురువారం ఘన సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ కె.రాజగోపాల్ మాట్లాడుతూ ప్రసాద్ ఎంతో అంకిత భావంతో పనిచేసేవారని, దస్త్రాలు తయారు చేయడంలో ఆయనకు విశేష నైపుణ్యం ఉందని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ సభలో డిప్యూటీ డైరెక్టర్లు జయరాజ్, డా.రామ్మోహన్, విపిసి డిప్యూటీ డైరెక్టర్ డా. మనోజ్, రిటైర్డ్ జె.డి ఎం. కిషోర్, మురళీధర్, జిల్లా పశు సంవర్ధక శాఖ అసోసియేషన్ సభ్యులు, ప్రసాద్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - మందస : పాడి రైతులు ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మందస మండల హరిపురం పశువైద్యాధికారులు డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ కిల్లి ఉమాభారతిలు అన్నారు. శుక్రవారం మందస మండలం నిరిపురం మరియు భోగాపురం సచివాలయాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాలలో వ్యాధి నిరోధక టీకాలు వేయడం, దూడలకు అంతర పరాన్న జీవులు మందులు తాగించడంతో పాటు శిబిరానికి తీసుకువచ్చిన పశువులకు చికిత్స చేసి మందులు అందజేశారు. అనం తరం పాడి రైతులకు పశు పోషణలో తీసుకోవాల్సిన మెళైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ధనుంజయ రావు, బాలకృష్ణ, శ్రీను, సంతోషి, హరికృష్ణ, కళ్యాణ్, నేతాజీ, లక్ష్మీ, పార్వతి, రాజ్యలక్ష్మి, ఉమా, మురళి, ఇంతియాజ్, పురుషోత్తం పాల్గొన్నారు.

నాడు టీడీపీ సభ్యత్వ నమోదు... నేడు కార్యకర్తకు భీమా సౌకర్యం

విశాలాంధ్ర - పోలాకి : ఎవరైతే అప్పట్లో టీడీపి సభ్యత్వం నమోదు చేసుకున్నారో వారికి ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందిన కుటుంబ సభ్యులకు బీమా వర్తిస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలోని రాజారామపురం గ్రామానికి చెందిన మైలపల్లి గురుదేవి ఇటీవల శ్రీకాకుళం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ మేరకు ప్రభుత్వం భీమా పరిహారం మంజూరు చేయడంతో శుక్రవారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మృతురాలు భర్త అప్పలరాజుకు రెండు లక్షల రూపాయలు పరిహారం అందజేశారు. మండల నీటి సంఘం అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పల నాయుడు, నల్లనా వెంకునాయుడు, మైలి విల్లి త్రినాధరావు, కొమర ఎర్రయ్య, కె.తాతారావు, ఉప్పాడ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఫీజు పోరు హాస్యాస్పదం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులకు ఫీజులు సక్రమంగా చెల్లించకుండా నేడు వైసీపీ ఫీజు పోరు అని కార్యక్రమాన్ని చేపట్టాలనుకోవడం హాస్యాస్పదమని ఎచ్చెర్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బోర శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో విమర్శించారు. ఫీజు పోరు ప్రకటన విడుదల సమయంలో మాజీ మంత్రి జోగి రమేష్ అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. గతంలో అమలులో ఉన్న ఫీజు రియంబర్స్మెంటు విధానాన్ని విద్యా దీవెనగా పేరు మార్చడమే వైసీపీ చేసిన గొప్ప అని ప్రశ్నించారు. 2014-19 టీడీపీ పాలనలో 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రియం బర్స్మెంట్ అందజేస్తే, వైసీపీ పాలనలో 9 లక్షల మందికే పరిమితం చేసిందని విమర్శించారు. 2019కు ముందు ఫీజులను ప్రభుత్వమే నేరుగా కళాశాలకు చెల్లించేదని, దీంతో విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి ఉండేదికాదన్నారు. వైసీపీ పాలనలో ఎంతో మంది విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు, యువతకు మేలు కలుగజేసే కార్య క్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు.

నియోజకవర్గ వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులుగా బిల్లుకోల్ దండాసి

విశాలాంధ్ర - జలుమూరు : నరసన్నపేట నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులుగా జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ తనను నియమించినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియ జేస్తున్నట్లు బెల్లుకోల్ దండాసి అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రం సార వకోట లో కలిసిన ఆయన ఈ విషయాన్ని వివరించారు. కృష్ణదాస్ నమ్మకంతో అభిమానంతో ఒక గిరిజన వ్యక్తిని గౌరవించి ఈ పదవి ఇచ్చి నియమించి నందుకు పార్టీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమయంలో గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన సంఘనలను మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ ప్రజల సంక్షేమం చూసిన మహనేతని దండాసి అన్నారు. మానవత్వంలో దేవుడు చూపించిన కృష్ణదాస్ నేతృత్వంలో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని దండాసి అన్నారు.

జెడ్పీ మాజీ చైర్మన్, సూర్యనారాయణ సేవలు చిరస్మరణీయం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : శ్రీకాకుళం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, ఎచ్చెర్ల సూర్యనారాయణ సేవలు చిరస్మరణీ యమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కొనియాడారు. శు క్రవారం ఆయన ఎచ్చెర్ల మండలం నారిపెంటం గ్రామంలో దివంగత నారి బాబు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణమూర్తి మాట్లాడుతూ సూర్యనారాయణ హయాంలో జిల్లా వ్యాప్తంగా జెడ్పీ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, ప్రజల మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'సదాశివుని'కి షిర్డీసాయి భజన సంఘం సత్కారం



విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ, వివిధ సేవా సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సామాజిక సేవాభిలాషి, సదాశివుని కృష్ణకు శుక్రవారం స్థానిక శ్రీ షిర్డీ సాయి మందిరం భజన సేవా సంఘం ప్రతి నిధులు ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు, కొండేటి పాపారావు, అంపలం వసంతకుమార్, వి.నాగేంద్ర, తాన్ని వల్లయ్య మాట్లాడుతూ ఇటీవల వైసిపి మేధావుల ఫోరం అధ్యక్షునిగా వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ నియామకం చేసినందుకు కృష్ణకు అభినందనలు తెలియచేశారు.

ఈ నెల 3న సంపత వినాయక యంత్ర శిఖర విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - లావేరు : లోపెంట గ్రామంలో గల రవిజెల దేవలపర్స్ వెంచర్లో ఫిబ్రవరి 3వ తేదీన సోమవారం వసంత పంచమి సందర్భంగా శ్రీ సంపద వినాయక యంత్ర శిఖర విగ్రహ ప్రతిష్ఠ సహిత గోశాల ప్రారంభోత్సవం జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు, రవిజెల దేవలపర్స్ అధినేత పోతకౌల సింహాచలం, లక్ష్మీ, గ్రామ ప్రజలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవం విద్యా ఉపాసకులు బ్రహ్మశ్రీ ఆరవెల్లి ఉమామహేశ్వర శర్మ, రాధాకృష్ణ శర్మ సోదరుల ఆధ్వర్యంలో, గ్రామ పురోహితులు సీతారామ పర్యవేక్షణలో ప్రతిష్ఠ కార్యక్రమములు జరపబడునన్నారు. ఈ సందర్భంగా అదేరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.